



నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com

## నిజామాబాద్ కామారెడ్డి

మంగళవారం 17 ఫిబ్రవరి 2026 6 పేజీలు


### నిజామాబాద్ నగర పాలక సంస్థ మేయర్‌గా

# కూరగాయల ఉమారాణి





- ప్రశాంతంగా నిజామాబాద్ మున్సిపల్ ప్రత్యేక సమావేశాలు
- జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ దిశానిర్దేశం కట్టుదిట్టమైన ఏర్పాట్లు
- సభ్యులతో ప్రమాణ స్వీకారం చేయించిన ప్రిసైడింగ్ అధికారులు
- డిప్యూటీ మేయర్‌గా సల్మా తహసీన్ ఎన్నిక



**సూర్య నిజామాబాద్ జిల్లా ప్రతినిధి**

నిజామాబాద్ జిల్లాలోని నగర పాలక సంస్థతో పాటు బోధన్, ఆర్మూర్, భీంగల్ మున్సిపాలిటీల ప్రత్యేక సమావేశాలు సోమవారం ప్రశాంతంగా ముగిసాయి. నూతనంగా ఎన్నికైన సభ్యుల ప్రమాణ స్వీకారం, మేయర్/డిప్యూటీ మేయర్, చైర్ పర్సన్/వైస్ చైర్ పర్సన్‌ల ఎన్నిక కోసం నిర్వహించిన ఈ ప్రత్యేక సమావేశాలకు జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ ఇలా త్రిపాఠి మార్గనిర్దేశంలో అధికారులు (మిగతా 2లో)

### ఎట్టకేలకు కామారెడ్డి మున్సిపల్ పీఠం

# కాంగ్రెస్ కైవసం

- కామారెడ్డి మున్సిపల్ చైర్ పర్సన్‌గా ఇప్ప ఉమారాణి
- వైస్ చైర్ పర్సన్‌గా కాసర్ల గోదావరి



**సూర్య కామారెడ్డిజిల్లా ప్రతినిధి**

ఎట్టకేలకు కామారెడ్డి మున్సిపల్ పీఠాన్ని కాంగ్రెస్ కైవసం చేసుకుంది. బిఆర్ ఎస్ మద్దతుతో చైర్పర్సన్‌గా కాంగ్రెస్‌కు చెందిన ఇప్ప ఉమారాణి ఎన్నిక కాగా, వైస్ చైర్పర్సన్‌గా కాసర్ల గోదావరి ఎన్నికయ్యారు. ఇచ్చే పుచ్చ ధోరణితో కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలు వ్యవహరించాయి. 19 కౌన్సిలర్ స్థానాలను గెలుచుకున్న కాంగ్రెస్ పార్టీకి పూర్తి మెజార్టీ లేకపోవడంతో ఇండిపెండెంట్గా గెలిచిన ముగ్గురు అభ్యర్థులను కాంగ్రెస్లో చేర్చుకున్నారు. మరో నలుగురి కౌన్సిలర్ లు కాంగ్రెస్కు మద్దతు చెప్తేనే చైర్మన్ స్థానాన్ని కైవసం చేసుకుని అవకాశం ఉండడంతో, కాంగ్రెస్ పార్టీ పెద్దలు టిఆర్ఎస్ పార్టీ పెద్దలతో చర్చించి చైర్మన్ కు మద్దతిస్తే వైస్ చైర్మన్ తమ పార్టీకిచ్చి మద్దతు ఇవ్వాలని ఒప్పుకోవడంతో కథ సుఖాంతమైంది. రెండు రోజులపాటు ఉత్కంఠ గా ఉన్న కామారెడ్డి మున్సిపల్ చైర్మన్ స్థానాన్ని కాంగ్రెస్ ఎట్టకేలకు చేజిక్కించుకుంది. 11 కౌన్సిలర్ స్థానాలు గెలిచిన బిఆర్ఎస్ పార్టీ కీలకంగా మారింది. బిజెపి కి 16 కౌన్సిలర్ స్థానాలను గెలిచిన పూర్తి మెజార్టీ లేకపోవడంతో టిఆర్ఎస్ మద్దతు కోసం బిజెపి పార్టీ ప్రయత్నించింది. బిఆర్ఎస్ పార్టీ పెద్దలు సస్యమేరా అనడంతో బిజెపి ఒంటరిగానే చైర్పర్సన్, వైస్ చైర్మన్ స్థానానికి పోటీ చేయగా మెజార్టీ ఓట్లు రాకపోవడంతో కాంగ్రెస్ (మిగతా 2లో)

## ఎల్లారెడ్డి మున్సిపల్ పీఠంపై పద్మవికాసం..

- చైర్మన్‌గా 10వ వార్డు కౌన్సిలర్ పద్మ శ్రీకాంత్ ఎన్నిక
- వైస్ చైర్మన్‌గా మత్తమాల భాగ్యవతి




## కాంగ్రెస్ ఆధిపత్యం... మున్సిపాలిటీపై పట్టు.

**సూర్య బాన్సువాడ**







## బోధన్ మునిసిపల్ ఛైర్‌పర్సన్‌గా తూము పద్మ శరత్ రెడ్డి ఎన్నిక

- వైస్ చైర్మన్‌గా మీరు ఇలియాజ్ అలీ

## పార్టీ విధేయులకే పట్టం

- మున్సిపల్ చైర్మన్‌గా బోధిరే నాగమణి
- వైస్ చైర్మన్‌గా సంటి లత

**సూర్య,భీమ్‌గల్**





## ఆర్మూర్ మున్సిపల్ చైర్ పర్సన్‌గా గోనె లహరి

- వైస్ చైర్మన్‌గా కట్పల్లి వెంకట్ రెడ్డి

**సూర్య, ఆర్మూర్ ప్రతినిధి**



## ఎమ్మెల్యేనే అవినీతి సామ్రాట్

- కామారెడ్డి అభివృద్ధి కోసమే బిఆర్ఎస్‌తో జత కలిశాం
- రాష్ట్ర ప్రభుత్వ సలహాదారులు షబ్బీర్ అలీ

2లో

**సూర్య కామారెడ్డిజిల్లా ప్రతినిధి**



# నిజామాబాద్ నగర పాలక సంస్థ మేయర్‌గా కూరగాయల ఉమారాణి

**(మొదటి పేజీ తరువాయి)**

కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేశారు. నిజామాబాద్ నగరపాలక సంస్థ సమావేశానికి నిజామాబాద్ ఆర్డీఓ రాజేంద్ర కుమార్ ప్రిసైడింగ్ అధికారిగా వ్యవహరించగా, బోధన్, ఆర్మూర్ లలో సబ్ కలెక్టర్లు వికాస్ మహతో, అభిగ్యాన్ మాల్వియ, భీంగల్ లో జెడ్పీ సీ.ఈ.ఓ సాయగౌడ్ పీ.ఓగా బాధ్యతలు నిర్వర్తించారు. రాష్ట్ర ఎన్నికల సంఘం నిర్దేశించిన మేరకు ఉదయం 11.00 గంటలకు ప్రత్యేక సమావేశాలు ప్రారంభం అయ్యాయి. ఆయా పార్టీల వారీగా సభ్యులు సమావేశ మందిరాలలోకి చేరుకోగా, తెలుగు అక్షరమాలను అనుసరిస్తూ వరుస క్రమంలో నూతనంగా ఎన్నికైన సభ్యులతో ప్రిసైడింగ్ అధికారులు ముందుగా ప్రమాణ స్వీకారం చేయించారు. ఎక్స్ అఫీషియో సభ్యులుగా హోదా కలిగిన ఎం.పీ, ఎమ్మెల్సీ, ఎమ్మెల్యేలు సైతం స్పెషల్ మీటింగ్ లకు హాజరై మేయర్/డిప్యూటీ మేయర్, చైర్ పర్సన్/ వైస్ చైర్ పర్సన్ ఎన్నికలో పాల్గొన్నారు. ఎన్నికల సాధారణ పరిశీలకులు సీహెచ్.సత్యనారాయణ రెడ్డి ఎన్నిక ప్రక్రియను నిశితంగా పర్యవేక్షణ జరిపారు. మద్యాహ్నం 12.30 గంటలకు సరిపడా కోరం ఉందని నిర్ధారించుకున్న మీదట ఎన్నిక ప్రక్రియకు శ్రీకారం చుట్టారు. నిజామాబాద్ నగర పాలక సంస్థ మేయర్ పదవి కోసం కాంగ్రెస్ అభ్యర్థిగా 49వ డివిజన్ నుండి ఎన్నికైన కూరగాయల ఉమారాణి పేరును ఆ పార్టీకి చెందిన సభ్యుడు అగ్గు బోజన్న ప్రతిపాదించగా, అబుద్ బిన్ అథర్ బలపర్చారు. అలాగే, భారతీయ జనతా పార్టీ మేయర్ అభ్యర్థిగా జి.స్రవంతి రెడ్డి పేరును వీరమాచినేని ప్రమోద్ కుమార్ ప్రతిపాదించగా, ఎర్రం సుధీర్ బలపర్చారు. డిప్యూటీ మేయర్ పదవి కోసం ఎ.ఐ.ఎం.ఐ.ఎం తరఫున సల్మా తహసీన్, బీజేపి అభ్యర్థిగా బంటు రాము పోటీ పడ్డారు. దీంతో అధికారులు చేతులెత్తే విధానం ద్వారా ఎన్నిక జరిపించారు. నగర పాలక సంస్థలో మొత్తం 60 కార్పొరేటర్ లతో పాటు నిజామాబాద్ ఎం.పీ ధర్మపురి అరవింద్, ఎమ్మెల్సీ మహేష్ కుమార్ గౌడ్, ఎమ్మెల్యేలు డాక్టర్ భూపతి రెడ్డి, ధనపాల్ సూర్యనారాయణ, పి.రాకేశ్ రెడ్డిలు ఎక్స్ అఫీషియో హోదాలో ఓటింగ్ ప్రక్రియలో పాల్గొన్నారు. మొత్తం 65 మంది సభ్యులకు గాను 34 మంది సభ్యులు కాంగ్రెస్ అభ్యర్థిని కూరగాయల ఉమారాణిని మేయర్ గా, ఎఐఎంఐఎం అభ్యర్థిని సల్మా తహసీన్ ను డిప్యూటీ మేయర్ గా మద్దతు తెలిపారు. బీజేపీ అభ్యర్థులుగా పోటీ పడిన జి.స్రవంతి రెడ్డి, బంటు రాములకు 31 మంది మద్దతు లభించింది. దీంతో నిజామాబాద్ నగర మేయర్ గా ఉమారాణి, డిప్యూటీ మేయర్ గా సల్మా తహసీన్ లు ఎన్నికైనట్లు ప్రిసైడింగ్ అధికారి ప్రకటించి వారితో ప్రమాణ స్వీకారం చేయించారు. నగర పాలక సంస్థ కమిషనర్ దిలీప్ కుమార్ క్షేత్రస్థాయిలో స్వీయ పర్యవేక్షణ జరుపుతూ, ఎలాంటి గందరగోళానికి తావులేకుండా ఎన్నికల సంఘం నిబంధనలను తు.చ తప్పకుండా పాటిస్తూ, వీడియో చిత్రీకరణ నడుమ పూర్తి పారదర్శకంగా ఈ ఎన్నికల ప్రక్రియను జరిపించారు. ఇదే తరహాలో బోధన్ మున్సిపల్ చైర్ పర్సన్ గా తూము పద్మాశరత్ రెడ్డి, వైస్ చైర్ పర్సన్ గా ఇలియాస్ అలీని, ఆర్మూర్ లో మున్సిపల్ చైర్ పర్సన్ గా లహరి స్వామి, వైస్ చైర్ పర్సన్ గా కాటిపల్లి వెంకట్ రెడ్డిని, భీంగల్ లో మున్సిపల్ చైర్ పర్సన్ గా బి.నాగమణి స్వామి, వైస్ చైర్ పర్సన్ గా లతలను ఎన్నుకున్నారు. మేయర్/డిప్యూటీ మేయర్, చైర్ పర్సన్/ వైస్ చైర్ పర్సన్ ల ఎన్నికను పురస్కరించుకుని ఎలాంటి అవాంచనీయ సంఘటనలకు తావులేకుండా మున్సిపల్ కార్యాలయాల వద్ద కట్టుదిట్టమైన పోలీసు బందోబస్తును ఏర్పాటు చేశారు. నిజామాబాద్ నగర పాలక సంస్థ కార్యాలయం వద్ద అదనపు డీ.సీ.పీ బస్వారెడ్డి, ఏ.సీ.పీ ప్రకాష్ ఇతర పోలీసు అధికారులు బందోబస్తును పర్యవేక్షించారు.

# ఎట్టకేలకు కామారెడ్డి మున్సిపల్ పీఠం కాంగ్రెస్ కైవసం

**(మొదటి పేజీ తరువాయి)**

పార్టీకి చెందిన ఇప్ప ఉమారాణి మున్సిపల్ చైర్ పర్సన్ గా ఎన్నికయ్యారు. బి ఆర్ ఎస్ కు చెందిన కాసర్ల గోదావరి వైస్ చైర్మన్ గా ఎన్నికయింది. 38వ వార్డు నుంచి స్వతంత్ర అభ్యర్థిగా గెలుపొందిన ఇప్ప ఉమారాణి, కాంగ్రెస్లో చేరడంతో మున్సిపల్ చైర్ పర్సన్ గా అవకాశం ఇచ్చేందుకు టిఆర్ఎస్ నాయకులు సుముకుత వ్యక్తం చేసినట్లు తెలుస్తుంది. కామారెడ్డి మున్సిపల్ కార్యాలయానికి ఇప్ప ఉమారాణి తో పాటు 49 మంది కాంగ్రెస్ కౌన్సిలర్లు చేరుకొని ప్రమాణస్వీకారం చేశారు. అనంతరం ఎన్నికల ఇన్చార్జి జిల్లా స్థానిక సంస్థల అదన కలెక్టర్ మధు మోహన్ ఆధ్వర్యంలో ప్రమాణ స్వీకార కార్యక్రమం నిర్వహించారు. మున్సిపల్ చైర్ పర్సన్ స్థానానికి కాంగ్రెస్ పార్టీ నుండి ఇషాక్ షేక్ ఉమారాణిని చైర్ పర్సన్ గా ప్రతిపాదించగా కాంగ్రెస్ కౌన్సిలర్ అంజాద్ బలపరచగా కాంగ్రెస్, టిఆర్ఎస్ అభ్యర్థులు సంపూర్ణ మద్దతు తెలిపి ఉమారాణిని చైర్పర్సన్ గా ఎన్నుకున్నారు. బిజెపి చైర్ పర్సన్ గా బరిలో దిగిన సుజిత ను బిజెపి కౌన్సిలర్ గా గెలుపొందిన ప్రీతి గౌరవత్ ప్రతిపాదించగా, 11వ వార్డు బీజేపీ కౌన్సిలర్ కాసర్ల రాణి బలపరిచారు. కాగా ఆమెకు కామారెడ్డి ఎమ్మెల్యే రమణారెడ్డి,16 మంది బీజేపీ కౌన్సిలర్లు మద్దతు ఇవ్వగా సంపూర్ణ మెజార్టీ లేకపోవడంతో కాంగ్రెస్ అభ్యర్థి ఇప్ప ఉమారాణి చైర్పర్సన్ గా గెలుపొందారు. వైస్ చైర్మన్ గా కాసార్ల గోదావరిని 45వ వార్డు బిఆర్ఎస్ అభ్యర్థి పిట్ల వేణు ప్రతిపాదించగా 18 వ వార్డు బి ఆర్ ఎస్ కౌన్సిలర్ హఫీజ్ బేగ్ ప్రతిపాదించగా, బిజెపి నుండి వైస్ చైర్మన్ బరిలో మోటూరి శ్రీకాంత్ ను బిజెపి కౌన్సిలర్ మోటూరి శ్రీకాంత్ ని బలపరచగా కుంట లక్ష్మారెడ్డి ప్రతిపాదించారు. కాగా మున్సిపల్ వైస్ చైర్ పర్సన్ గా కాసర్ల గోదావరికి కాంగ్రెస్, బిఆర్ఎస్ సభ్యులు సంపూర్ణ మద్దతు తెలపడంతో వైస్ చైర్ పర్సన్ టిఆర్ఎస్ అభ్యర్థి కాసర్ల గోదావరి వైస్ చైర్మన్ గా ఎన్నికయ్యారు.

**- కాంగ్రెస్ కు బి ఆర్ ఎస్ మద్దతు:**

క్యాంపు రాజకీయాల్లో భాగంగా బిఆర్ఎస్ అభ్యర్థిగా గెలుపొందిన లక్ష్మీనారాయణ తమ పార్టీ అధిష్టానం పార్టీకి సంపూర్ణ మద్దతు తెలుపుతుందో ఆ పార్టీకే తమ మద్దతుని ఇస్తామని తెలుపడం తో కామారెడ్డి లో మరోసారి కాంగ్రెస్, బి ఆర్ ఎస్ పొత్తు బయటపడింది. ఎన్నికల ముందు మాటల యుద్ధం కురిపించుకునే పార్టీలు కామారెడ్డి లో రెండు ఒకటి కావడంతో ప్రజలు ఆశ్చర్యానికి గురయ్యారు. ఏది ఏమైనప్పటికి కామారెడ్డి మున్సిపల్ చైర్మన్ ఇటీవల స్వతంత్ర అభ్యర్థిగా ఆపిల్ గుర్తు నుండి గెలుపొంది కాంగ్రెస్ పార్టీలో చేరిన స్వాతంత్ర అభ్యర్థి ఇప్ప ఉమారాణి చైర్ పర్సన్ గా ప్రమాణ స్వీకారం చేయగా, వైస్ చైర్ పర్సన్ గా కాసర్ల గోదావరి లు ఎన్నికయ్యారు. కామారెడ్డి మున్సిపల్ లో మొత్తం 49 కౌన్సిలర్లు ఉండగా, మున్సిపల్ చైర్ పర్సన్ ఇప్ప ఉమారాణి, వైస్ చైర్ పర్సన్ గా కాసర్ల గోదావరి తో పాటు 49 మంది కౌన్సిలర్లుగా ప్రమాణ స్వీకారం చేశారు. అనంతరం చైర్ పర్సన్ గా ఇప్ప ఉమారాణిని, వైస్ చైర్ పర్సన్ గా కాసర్ల గోదావరి ఇలా ఎన్నిక జరిగింది. అనంతరం వారు చైర్ పర్సన్ గా, వైస్ చైర్ పర్సన్ గా ప్రమాణస్వీకారం చేశారు.

**- అంబరాన్ని అంటిన సంబరాలు :**

కామారెడ్డి మున్సిపల్ చైర్పర్సన్ స్థానాన్ని కాంగ్రెస్ పార్టీ కైవసం చేసుకోవడంతో కామారెడ్డి మున్సిపల్ ఎదుట ఇప్ప ఉమారాణి శ్రీనివాస్ అనుచరులు టపాకాయలు కాల్చి స్వీట్లు పంచారు. వైస్ చైర్ పర్సన్ ను బిఆర్ఎస్ కు చెందిన కాసర్ల గోదావరి స్వామి ఎన్నిక కావడంతో వారి అనుచరులు టాపాకాయలు కాల్చి, స్వీట్లు పంచే సంబరాలు చేశారు.



# ఎమ్మెల్యేనే అవినీతి సామ్రాట్

**- ఎమ్మెల్సీ టికెట్ ఇస్తే అమ్ముకున్నాడు 300 కోట్లతో కామారెడ్డి అభివృద్ధికి నిధులు**

**- కామారెడ్డి అభివృద్ధి కోసమే బిఆర్ఎస్ తో జత కలిశాం**

**- రాష్ట్ర ప్రభుత్వ సలహాదారులు షబ్బీర్ అలీ**

**సూర్య కామారెడ్డిజిల్లా ప్రతినిధి**

కామారెడ్డి ఎమ్మెల్యే అవినీతిపరుడని రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు షబ్బీర్ అలీ అన్నారు. సోమవారం ఆయన స్వగృహంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఎమ్మెల్యే పదేపదే అవినీతి గురించి మాట్లాడడం కంటే రైతుల డబ్బులతో కొన్న కళాశాల ఆస్తులను ఎందుకు అమ్ముకున్నాడని ప్రశ్నించారు. అరోరా ఇంజనీరింగ్ యాజమాన్యానికి 18 కోట్లకు స్థలాన్ని అమ్మాడని అది అవినీతి కాదా అని ప్రశ్నించారు. అంతేకాకుండా తాను ఎమ్మెల్సీ టికెట్ ఇప్పిస్తే అమ్ముకొని పోటీ నుంచి విరమించుకున్నాడని అవినీతి చరిత్ర ఎమ్మెల్యే తాటిపల్లి రమణారెడ్డి దేనని అన్నారు. కామారెడ్డి అభివృద్ధి కోసం టిఆర్ఎస్ తో జతకట్టి చైర్మన్ స్థానాన్ని కైవసం చేసుకున్నట్లు తెలిపారు. ముదిరాజ్ సామాజిక వర్గానికి చెందిన ఇప్ప ఉమారాణి కామారెడ్డి మున్సిపల్ చైర్ పర్సన్ గా ఎన్నికయ్యారు అన్నారు. బిఆర్ఎస్ కు వైస్ చైర్మన్ పదవిని ఇచ్చామన్నారు. కాంగ్రెస్ పార్టీకి పూర్తి మెజార్టీ రానందున కామరెడ్డి అభివృద్ధిని దృష్టిలో పెట్టుకొని టిఆర్ఎస్ కౌన్సిలర్ మద్దతు పొందమన్నారు. బిజెపికి చెందిన ఎమ్మెల్యే రమణారెడ్డి ఎమ్మెల్యేగా ఎన్నికై రెండు సంవత్సరాలు గడిచిన కామారెడ్డిలో ఒక అభివృద్ధి చేసిన పాపాన పోలేదని అన్నారు. తమ అభివృద్ధి చేస్తుంటే అడ్డుకుంటూ సన్నాయి మాటలు మాట్లాడుతున్నాడు అన్నారు. ఆకాశం పై ఉమ్మివేస్తే మన పైనే పడుతుందని అనే విషయాన్ని ఎమ్మెల్యే గ్రహించాలని కోరారు.ఇటీవల సీఎం రేవంత్ రెడ్డిని నిజామాబాద్ స్మార్ట్ సిటీ కోసం 1000 కోట్లు ఇస్తే కామారెడ్డికి 500 కోట్లు ఇవ్వాలని అడిగినట్లు తెలిపారు. ప్రత్యేక నిధుల కింద కామారెడ్డికి 300 కోట్లు ఇస్తామని సీఎం రేవంత్ రెడ్డి చెప్పారని తెలిపారు. ఇప్పటికే కామారెడ్డిలో పలు అభివృద్ధి పనులు జరుగుతున్నాయని తెలిపారు. కామారెడ్డి లో తాగునీటి సమస్య లేకుండా మార్చి వరకు పూర్తి స్థాయిలో నీటి సమస్య లేకుండా పనులు పూర్తవుతాయని తెలిపారు.




# ప్రజావాణి ఫిర్యాదులను త్వరితగతిన పరిష్కరించాలి

**- కలెక్టర్ ఇలా త్రిపాఠి**

**సూర్య నిజామాబాద్ జిల్లా ప్రతినిధి**

ప్రజా సమస్యల సత్వర పరిష్కారం కోసం ప్రతి సోమవారం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలోని ప్రధాన సమావేశ మందిరంలో నిర్వహిస్తున్న ప్రజావాణి కార్యక్రమానికి ప్రాధాన్యతనిస్తూ, ఫిర్యాదులను త్వరితగతిన పరిష్కరించాలని కలెక్టర్ ఇలా త్రిపాఠి అధికారులను ఆదేశించారు. మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో తాత్కాలిక విరామం అనంతరం తిరిగి సోమవారం ఐ.డీ.ఓ.సీ కాన్ఫరెన్స్ హాల్ లో ప్రజావాణి కార్యక్రమం నిర్వహించారు. అదనపు కలెక్టర్ కిరణ్ కుమార్, ట్రైనీ కలెక్టర్ కరోలిన్ చింగ్తియాన్ మావి, జెడ్పీ డిప్యూటీ సీ.ఈ.ఓ సాయన్నలతో కలిసి కలెక్టర్ ఇలా త్రిపాఠి ప్రజావాణి ఫిర్యాదులు స్వీకరించారు. 34 వినతులు అందగా, వాటి పరిష్కారం కోసం సంబంధిత శాఖల అధికారులకు అందించారు. ఫిర్యాదుల పరిష్కారంలో జాప్యం చేయవద్దని సూచించారు. కాగా, మండల ప్రత్యేక అధికారులు క్షేత్రస్థాయిలో పర్యటిస్తూ, ఆయా కార్యాలయాల పనితీరును, ప్రభుత్వ పథకాలు, సంక్షేమ కార్యక్రమాల అమలును నిశితంగా పర్యవేక్షించాలని, ఎప్పటికప్పుడు నివేదికలు అందించాలని ఆదేశించారు. ముఖ్యంగా పాఠశాలలు, వసతి గృహాలు, రెసిడెన్షియల్ స్కూళ్ళను సందర్శించి, నాణ్యమైన విద్య, పౌష్టికాహారం అందేలా పర్యవేక్షణ జరపాలన్నారు. బాలికల విద్యాలయాలు, హాస్టళ్ళలో విద్యార్థినుల భద్రతా చర్యలపై ప్రత్యేక దృష్టిని కేంద్రీకరించేలా తగు జాగ్రత్తలు సూచించాలన్నారు. ఎక్కడ కూడా భోజనం కలుషితం కాకుండా చూడాలని, విద్యార్థులు ఆరోగ్యాల పరిరక్షణకు అంకితభావంతో కృషి చేయాలన్నారు. ప్రత్యేక అవసరాలు కలిగిన విద్యార్థులు కోసం ఉద్దేశించిన భవిత కేంద్రాల నిర్మాణాలను వేగంగా పూర్తి చేయించాలని ఆదేశించారు. ప్రజావాణి కార్యక్రమంలో వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

# నిజామాబాద్‌లో సెంచరీ మ్యాట్రెస్సెస్ అండ్ సోఫాస్ కొత్త ఎక్స్‌పీరియన్స్ స్టోర్ ప్రారంభం

**సూర్య ఇందూరు**

దక్షిణ భారతదేశంలో తన ఉనికిని మరింత బలోపేతం చేస్తూ, మూడు దశాబ్దాల చరిత్ర కలిగిన ప్రముఖ స్లీప్ స్పెషలిస్ట్ బ్రాండ్ సెంచరీ మ్యాట్రెస్సెస్ అండ్ సోఫాస్ నిజామాబాద్‌లోని వినాయక నగర్‌లో తన కొత్త ఎక్స్‌పీరియన్స్ స్టోర్‌ను ఘనంగా ప్రారంభించింది. తెలంగాణ వ్యాప్తంగా తన రిటైల్ నెట్‌వర్క్‌ను వేగంగా విస్తరించాలనే లక్ష్యంలో భాగంగా ఈ స్టోర్‌ను ఏర్పాటు చేశారు. ఈ కొత్త స్టోర్ ద్వారా నిజామాబాద్‌లోని వినియోగదారులకు అత్యాధునికమైన నిద్ర మరియు సౌకర్యవంతమైన సోఫా పరిష్కారాలు మరింత చేరువయ్యాయి. గ్రాండ్ లాంచ్ వేడుకల్లో భాగంగా, ఈ ప్రారంభోత్సవ సమయంలో వినియోగదారులు మ్యాట్రెస్ కొనుగోలుపై 20 శాతం వరకు తగ్గింపు పొందవచ్చు. వీటితో పాటు అర్హత కలిగిన కొనుగోళ్లపై పిల్లోస్, బెడ్ షీట్లు, మ్యాట్రెస్ ప్రొటెక్టర్లను ఉచితంగా అందిస్తున్నారు. అంతేకాకుండా, ఎంచుకున్న యాక్సెసరీలపై బై 1 గెట్ 1 ఆఫర్ అందుబాటులో ఉంది. దీనివల్ల వినియోగదారులు తమ బెడ్రూమ్ సౌకర్యాలను మరింత సులభంగా మెరుగుపరుచుకోవచ్చు. దీనికి అదనంగా, మ్యాట్రెస్ కొనుగోలు చేసే వారికి సోఫాలపై 40 శాతం వరకు భారీ తగ్గింపు లభిస్తుంది. తద్వారా తమ బెడ్రూమ్, లివింగ్ రూమ్ రెండింటినీ ఒకేసారి సరికొత్త సౌకర్యాలతో ఆధునీకరించుకునే అవకాశం కలుగుతుంది. ఈ స్టోర్ ద్వారా బజాజ్ ఫిన్ సర్వ్ ద్వారా సులభమైన ఫైనాన్స్ సౌకర్యాలను కూడా కల్పిస్తున్నారు. కొన్ని ఎంపిక చేసిన ఆర్డర్లపై వేగవంతమైన, ఉచిత డెలివరీ సౌకర్యం అందుబాటులో ఉంది. అంతేకాకుండా, ప్రారంభంలో కొనుగోలు చేసే కస్టమర్ల కోసం ప్రత్యేకమైన గిఫ్ట్ హ్యాంపర్లు కూడా సిద్ధంగా ఉన్నాయి. వినియోగదారులకు ఎటువంటి




ఇబ్బంది లేకుండా షాపింగ్ అనుభవాన్ని అందించేందుకు ఈ అవుట్‌లెట్‌లో విశాలమైన పార్కింగ్ సదుపాయం, కస్టమర్లకు ప్రాధాన్యత నిచ్చే ప్రత్యేక రిటైల్ లేఅవుట్ ఏర్పాటు చేశారు. బిల్డింగ్ నంబర్ 1-13-4052, రుక్మిణి ఛాంబర్స్ పక్కన, వినాయక్ నగర్, హైదరాబాద్ రోడ్డులో వ్యూహాత్మకంగా ఏర్పాటు చేసిన ఈ కొత్త ఎక్స్‌పీరియన్స్ స్టోర్ వినియోగదారులకు ప్రత్యక్షంగా, లోతైన షాపింగ్ అనుభూతిని అందించేలా రూపొందించారు. ఈ అవుట్‌లెట్‌లో వివిధ రకాల మ్యాట్రెస్సెస్, సోఫాలు మరియు స్లీప్ యాక్సెసరీలను ప్రదర్శిస్తున్నారు. ఇవి విభిన్నమైన సౌకర్యాలు, ఆరోగ్యం, జీవనశైలి అవసరాలకు అనుగుణంగా అందుబాటులో ఉన్నాయి. ఈ స్టోర్‌ను సెంచరీ మ్యాట్రెస్సెస్ అండ్ సోఫాస్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ ఉత్తమ్ మలానీ, స్థానిక భాగస్వాములు, వినియోగదారులు, పరిశ్రమ ప్రముఖుల సమక్షంలో ఘనంగా ప్రారంభించారు. ఈ ప్రాంతంలో అత్యాధునిక సాంకేతికతతో కూడిన ప్రీమియం స్లీప్ సొల్యూషన్స్‌కు ఉన్న డిమాండ్‌ను ప్రతిబింబిస్తూ, ఈ ప్రారంభోత్సవానికి స్థానికుల నుండి విశేష స్పందన లభించింది. ఈ సందర్భంగా ఉత్తమ్ మలానీ మాట్లాడుతూ.. "నిరంతర ఆవిష్కరణలు, వినియోగదారుల అవసరాలకు అనుగుణమైన డిజైన్ల ద్వారా సౌకర్యాన్ని సరికొత్తగా నిర్వచించడానికి మేం కట్టుబడి ఉన్నాం. నిజామాబాద్‌లో మా ఎక్స్‌పీరియన్స్ స్టోర్‌ను ప్రారంభించడం తెలంగాణలో మా ఉనికిని బలోపేతం చేయడంలో ఒక ముఖ్యమైన అడుగు. వినియోగదారులు తమ దీర్ఘకాలిక ఆరోగ్యం కోసం సరైన నిద్ర పరిష్కారాలను ఎంచుకునేలా, వారికి పర్సనలైజ్డ్ అవగాహనతో కూడిన కొనుగోలు అనుభవాన్ని అందించడమే మా లక్ష్యం" అని ఆయన పేర్కొన్నారు. ఈ కొత్త ఎక్స్‌పీరియన్స్ స్టోర్ ఆర్థోపెడిక్ మ్యాట్రెస్సెస్, మెమరీ ఫోమ్ సొల్యూషన్స్, అడ్వాన్స్‌డ్ స్ప్రింగ్ సిస్టమ్స్, ఎర్గోనామిక్ సోఫాలతో కూడిన విస్తృత శ్రేణి ఉత్పత్తులను అందిస్తోంది. ఈ ఉత్పత్తులు హై-డెన్సిటీ ఫోమ్ టెక్నాలజీ, కూలింగ్ కంఫర్ట్ లేయర్స్, యాంటీ మైక్రోబియల్ ప్రొటెక్షన్ సొల్యూషన్స్‌తో తయారు చేశారు. ఇవి మన్నిక, పరిశుభ్రత, మెరుగైన నిద్ర నాణ్యతను నిర్ధారిస్తాయి. సౌకర్యవంతమైన పరిష్కారాల కోసం ఒకే చోట అన్ని లభించేలా (వన్-స్టాప్ డెస్టినేషన్) రూపొందించిన ఈ స్టోర్, వినియోగదారులు కొనుగోలు చేయడానికి ముందు ఉత్పత్తులను స్వయంగా అనుభూతి చెందే అవకాశాన్ని కల్పిస్తుంది. ఇక్కడ ఉన్న శిక్షణ పొందిన స్లీప్ అడ్వైజర్లు వినియోగదారుల వ్యక్తిగత సౌకర్యం, ఆరోగ్య అవసరాల ఆధారంగా సరైన వాటిని ఎంచుకోవడంలో మార్గనిర్దేశం చేస్తారు. భారత్ అంతటా 4 వేల 500 కంటే ఎక్కువ డీలర్ అవుట్‌లెట్లు, 450కి పైగా ఎక్స్‌క్లూజివ్ బ్రాండ్ స్టోర్ల బలమైన నెట్‌వర్క్‌తో, సెంచరీ తన రిటైల్ ఉనికిని విస్తరిస్తూనే ఉంది. వినియోగదారులు మెరుగైన నిద్రను, మెరుగుపర్చిన జీవనశైలి సౌకర్యాన్ని పొందేలా చేయాలనే తన ప్రధాన లక్ష్యానికి కట్టుబడి ఈ విస్తరణను కొనసాగిస్తోంది.

## తాగునీటి ఇబ్బంది లేకుండా ముందస్తు చర్యలు

**సూర్య- బిక్కనూర్**



మండలంలోని రామేశ్వర్ పల్లి గ్రామంలో ఇటీవల తరచుగా మోటార్లు కాలిపోయి నీటి ఎద్దడి ఏర్పడడంతో రానున్న వేసవి కాలాన్ని దృష్టిలో ఉంచుకొని గ్రామ ప్రజలకు ఎలాంటి త్రాగునీటి ఎద్దడి కలగకుండా ముందస్తుగా గ్రామపంచాయతీ పాలకవర్గ సభ్యులు నూతన మోటార్లను కొనుగోలు చేసి సోమవారం పంచాయతీ సిబ్బందిచే బిగించారు. ఈ సందర్భంగా గ్రామ పంచాయతీ పాలకవర్గ సభ్యులు మాట్లాడుతూ గ్రామంలో ఎలాంటి తాగునీటి ఇబ్బంది లేకుండా ముందస్తు చర్యలు చేపట్టినట్లు వివరించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ చేపూరి రాణి రాజు, ఉపసర్పంచ్ వినోద్ గౌడ్, మిషన్ భగీరథ ఏఈ శ్రీనివాస్, గ్రామపంచాయతీ కార్యానిర్వాహణాధికారి శ్యామ్, వార్డు సభ్యులు మద్ది కృష్ణారెడ్డి, శశికుమార్, పనాసా రాజు, కూతురు రమేష్, తేలు భవాని ధర్మ స్వామి, మన్నే కళ్యాణి రవి, గ్రామపంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

## కంచర్లలో వెంకీ ఫ్రెండ్స్ అన్నదాన కార్యక్రమం

**సూర్య- బిక్కనూర్**



మండలంలోని కంచర్ల గ్రామంలో మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించు కొని ఉపవాస దీక్షలు ఉన్న గ్రామస్తుల కోసం సోమవారం వెంకీ ఫ్రెండ్స్ యూత్ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భం గా యూత్ క్లబ్ సభ్యులు మాట్లాడుతూ ప్రతి సంవత్సరం శివరాత్రి మరు సటి రోజు గ్రామంలో అన్నదాన కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు, అలాగే సామాజిక సేవా కార్యక్రమాలను పెద్ద ఎత్తున చేపట్టనున్నట్లు వారు వివరి ంచారు. అన్నదాన కార్యక్రమానికి పెద్ద ఎత్తున భక్తులు గ్రామస్తులు తరలివచ్చి పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో వెంకీ ఫ్రెండ్స్ అసోసియేషన్ సభ్యులు పాల్గొన్నారు

## నూతనంగా ఎన్నికైన సర్పంచులు వార్డు సభ్యులకు శిక్షణ తరగతులు

**సూర్య,బీర్కూర్**



బీర్కూర్ మండల కేంద్రంలోని ఇటీవల ఎన్నికైన నూతన సర్పంచులకు వార్డు సభ్యులకు ఒకరోజు శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు. రైతు వేదికలోని సమావేశ హాలులో మండల పరిషత్ అధికారి శ్రీనిధి ఆధ్వర్యంలో శిక్షణ తరగతులను నిర్వహించారు. గ్రామ పాలనను సమర్థవంతంగా నిర్వహించడానికి శిక్షణ కార్యక్రమాలు ఎంతగానో ఉపయోగపడతాయని మండల పరిషత్ అధికారిని శ్రీనిధి తెలిపారు. గ్రామ పంచాయితీ విధులు, బాధ్యతలపై సర్పంచులకు వార్డు సభ్యులకు తెలియ జేశారు. గ్రామంలో ప్రభుత్వ పథకాల అమలు పద్ధతులు, ప్రణాళిక తయారీ, ఆర్థిక నిర్వహణ, బడ్జెట్ లెక్కలపై అవగాహన వంటి ముఖ్య విషయాలను తెలియజేశారు. పంచాయతీరాజ్ అమలు చేస్తున్నటువంటి చట్టాలను, గ్రామ సభ నిర్వహించడం పారిశుద్ధ్యం, ఆరోగ్యం వాటిపై ప్రతి ఒక్కరు అవగాహన ఏర్పరుచుకోవాలని తెలియజేశారు.

**భార్యల స్థానంలో భర్తల పెత్తనం**

ఇటీవల ముగిసిన పంచాయితీ ఎన్నికలలో ఎన్నికైన భార్యల స్థానంలో కొంతమంది భర్తలు పెత్తనం చేలాయిస్తున్నారు. భార్యల స్థానంలో భర్తలు సమావేశానికి హాజరై దర్జాగా కూర్చున్నారు. దీనిపై చర్యలు తీసుకోవాల్సిన అధికారులు ఏమి పట్టనట్టు మౌనం వహిస్తున్నారు. గ్రామపంచాయతీ వ్యవస్థ బలపడాలంటే ఎన్నికైన మహిళలు స్వతంత్రంగా తమ అధికారాలు వినియోగించే అవకాశం కల్పించాలి. అప్పుడే నిజమైన ప్రజాస్వామ్యం, అభివృద్ధి సాధ్యపడుతుంది. కేవలం ఎన్నికైన మహిళలను ఇంటికే పరిమితం చేస్తూ కొంత మంది భర్తలు సమావేశాలకు, అధికార కార్యకలాపాలలో దూరి పెత్తనం చెలాయిస్తున్నారు. ఇది ఇలాగే సాగితే రాబోవు రోజులలో మహిళా ప్రతినిధులకు అవగాహన లేకుండా ఉంటుందని, తక్షణమే దీనిపై కఠిన చర్యలు తీసుకొని పాలనపరంగా ,ఆర్థిక వ్యవహారాలలో భర్తలు తలదూర్చకుండా ఉండేందుకు చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీఓ మహబూబ్, సూపరింటెండెంట్ భాను ప్రకాష్, టిఓటిలు నవీన్, రమేష్ పంచాయతీ కార్యదర్శులు గంగారాం,ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

## మేయర్ గా ముదిరాజ్ బిడ్డ నియామకంపై సంబరాలు

**సూర్య వేల్పూర్**



వేల్పూరు మండల కేంద్రంలో ముదిరాజ్ సంఘం ఆధ్వర్యంలో నిజామాబాద్ నగర మేయర్ గా ముదిరాజ్ బిడ్డ ఉమారాణి కరాటే రమేష్ ముదిరాజ్ సామాజిక వర్గానికి కేటాయించి నందున వేల్పూరు లో ముదిరాజ్ సంఘం ఆధ్వర్యంలో పాటకులు పేల్చి సీట్లు పంచుకొని సంబరాలు చేసుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భవిష్యత్తులో మరిన్ని ఉన్నత స్థానాలను అధిరోహించడానికి ముదిరాజ్ బిడ్డలకు మొదటి మెట్టు అని అన్నారు. ఈ కార్యక్రమంలో ముదిరాజ్ సంఘం సభ్యులు పాల్గొన్నారు.

## తీవ్ర దోమల బెడద పనిచేయని ఫాగింగ్ యంత్రం

**సూర్య,బీర్కూర్**



గత కొంతకాలంగా తీవ్రమైన దోమల బెడదతో గ్రామ ప్రజలందరు అనారోగ్యం పాలవుతున్నామని వెంటనే ఫాగింగ్ యంత్రం ఏర్పాటు చేసి సమస్యను పరిష్కరించాలని కోరుతున్నారు. తీవ్ర దోమల బెడద వలన డెంగ్యూ, మలేరియా, వైరల్ జ్వరాలు వ్యాపించే ప్రమాదం ఉందని పిల్లలు, వృద్ధులు దోమల బెడదలతో అనారోగ్యం పాలయి ఆసుపత్రి పాలవుతున్నామని గ్రామంలో వెంటనే ఫాగింగ్ యంత్రం ఏర్పాటు చేసి రాత్రి వేళల్లో దోమల మందు పిచికారి చేయాలని పలువురు సర్పంచ్ ధర్మ తేజను కోరుతున్నారు. ఈ సమస్యను పరిష్కరించి ప్రజల ఆరోగ్యాన్ని కాపాడే విధంగా గ్రామపంచాయతీ సిబ్బంది చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

## సర్పంచ్, ఉప సర్పంచ్‌లకు బాల్యమిత్రుడి సన్మానం

**సూర్య రాజంపేట**



రాజంపేట గ్రామంలో కొత్తగా ఎన్నికైన సర్పంచ్ దుబ్బని శ్రీకాంత్, ఉపసర్పంచ్ ఇమ్రాన్ అలీని వారి చిన్ననాటి స్నేహితుడు సోమనాథ్ శర్మ సన్మానించారు. బాల్యమిత్రులుగా కలిసి ఎదిగిన ఇద్దరు ప్రజాప్రతినిధులకు పూలమాలలు వేసి శాలువాలతో సత్కరించారు. ఈ సందర్భంగా గ్రామాభివృద్ధికి కృషి చేసి ప్రజల విశ్వాసాన్ని నిలబెట్టుకోవాలని ఆకాంక్షించారు. సర్పంచ్ శ్రీకాంత్, ఉపసర్పంచ్ ఇమ్రాన్ అలీ గ్రామ ప్రజలకు న్యాయం చేస్తూ పారదర్శక పాలన అందిస్తామని తెలిపారు.

## ఫార్మా కంపెనీ పనులు ఆపకపోతే ఉద్యమం తప్పదు

**సూర్య- బిక్కనూర్**



మండలంలోని నూతనంగా నిర్మిస్తున్న ఫ్యూజన్ ఫార్మా కంపెనీ నిర్మాణ పనులు నిలిపివేయకుంటే పెద్ద ఎత్తున ఉద్యమం చేపడు తామని, మండలంలోని పెద్దమల్లారెడ్డి గ్రామ సర్పంచ్ కోదూరి సాయ గౌడ్ హెచ్చరించారు. ఫ్యూజన్ ఫార్మా కంపెనీ ఏర్పాటు చేయవద్దని మండలంలోని అన్ని గ్రామాల పంచా యతీల కార్యవర్గ సభ్యులు ఏకగ్రీవ తీర్మానాలు చేస్తే, కంపెనీ వారు పనులు నిలిపివేయకుండా నిర్మాణ పనులు చేపడుతున్నారని ఆరోపిస్తూ సోమవారం ఎమ్మార్వో సునీతా దేవికి వినతి పత్రం అందజేశారు. అంతకుముందు నిర్మా ణ పనులు చేపడుతున్న ప్రాంతంలో ఆందోళన చేపట్టి పనులు నిలిపివేసి ఎమ్మార్వో కు ఫిర్యాదు చేశారు. ఈ కార్యక్రమంలో పెద్ద మల్లారెడ్డి గ్రామ పాలకవర్గ సభ్యులు, గ్రామ అఖిలపక్ష నాయకులు ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు

# మోడీ ప్రభుత్వం అమెరికాతో చేసుకున్న స్వేచ్ఛ వాణిజ్య ఒప్పందాన్ని రద్దు చేసుకోవాలి

### -AIKMS జిల్లా అధ్యక్షులు వేల్పూర్ భూమయ్య

**సూర్య ఇందూర్**

అమెరికాతో నరేంద్ర మోడీ ప్రభుత్వం ఇటీవల చేసుకున్న స్వేచ్ఛ వాణిజ్య ఒప్పందం (ముందే సంక్షోభంలో ఉన్న మన భారత దేశ వ్యవసాయ రంగానికి) ఉరితాళ్లు గా మారుతాయని ఇప్పటికైనా ఆ ఒప్పందాలను రద్దు చేసుకోవాలని అఖిల భారత రైతు కూలీ సంఘం AIKMS జిల్లా అధ్యక్షులు వేల్పులు భూమయ్య అన్నారు.

తేదీ 16-02-2026న AIKMS మండల కమిటీ ఆధ్వర్యంలో మోపాల్ మండల కేంద్రంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో భూమయ్య మాట్లాడినారు. మా ఇంటికొస్తే నాకేం తెస్తావ్ మీ ఇంటికి వస్తే నాకేం ఇస్తావు అన్నట్లు ఈ ఒప్పందం వల్ల మన దేశంలో పండిన ఆహార ఉత్పత్తులను పక్కనపెట్టి ఎలాంటి సుంకాలు లేకుండా అమెరికా నుండి పత్తి, పాలు, సొయా బిన్ నూనె గింజలు తదితర ఆహార ఉత్పత్తులను ఈ దేశంలో దిగుమతి చేసుకునే ఒదుకు ఎందుకు మోడీ ప్రభుత్వం అనుమతించిందన్నారు. మన ఉత్పత్తులు ఎగుమతి చేయాలంటే 18 శాతం సుంకాలు అమెరికా విధిస్తుందని దీనివల్ల భారత దేశ ఆహార



ఉత్పత్తులపై ఆంక్షలు విధించి రైతులను కుదేలు చేయడమే కాక మరేంటని భూమయ్య అన్నారు. ఇప్పటికే రైతంగం తమ పంటలకు మద్దతు ధరల గ్యారంటీ చట్టాన్ని తీసుకువచ్చి స్వామి నాథన్ కమిషన్ సూచనల ప్రకారం C2+50% ధరలు ఇవ్వాలని డిమాండ్ చేస్తున్నారని వాంన్నారు. పార్లమెంటులో రైతులకు ఇచ్చిన హామీని అమలు చేయని కేంద్ర ప్రభుత్వం కనీసం పార్లమెంటుకు సైతం సమాచారం లేకుండా ఈ వాణిజ్య ఒప్పందాన్ని చేసుకోవడం ఏంటని వారన్నారు. సకల వనరులు సంపద ఉన్న మన దేశంలోకి విదేశీ ఆహార ఉత్పత్తులను దిగుమతి చేసుకొని భారత రైతు వ్యవసాయాన్ని ఏం చేయాలని చూస్తున్నారని వారు ఆగ్రహం వ్యక్తం చేశారు.మీకు చిత్తశుద్ధి ఉంటే ముందుగా రైతుల అప్పులను మాఫీ చేసి భారత రైతును రుణ విముక్తులు చేసి వారి పంటలకు గిట్టుబాటు ధరలు కల్పించండి అని వారు అన్నారు. మీరు ఇటీవల తీసుకువచ్చిన విద్యుత్ సవరణ చట్టం, విత్తన చట్టం,మహాత్మ గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ గ్యారెంటీ చట్టం స్థానంలో జి రామ్ జి చట్టాలు రైతులకు వ్యవసాయ కూలీలకు మెడ మీద వేలాడదీసిన కత్తిలా ఉన్నాయని వరన్నారు. ముందుగా వాటిని వెనుకకు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు.ఇప్పటికైనా మీరు చేసుకున్న స్వేచ్ఛ వాణిజ్య ఒప్పందం రద్దు చేసుకునే వరకు రైతాంగం ఉద్యమిస్తుందని ఆ వెలుగులోనే సంయుక్త కిసాన్ మోర్చా SKM రైతు సంఘాల ఆధ్వర్యంలో ఆందోళన కార్యక్రమం చేపట్టనున్నామని వారు అన్నారు. ఇంకా ఈ సమావేశంలో జిల్లా ఉపాధ్యక్షులు అగ్గు ఎర్రన్న, కే సాయిలు,దోమడి రమేష్, చిన్న గణేష్,చిన్న మల్లయ్య, రాజ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు

# మానవత్వాన్ని చాటిన రక్తదాతలు

### -ఐవిఎఫ్ సేవాదళ్ రాష్ట్ర చైర్మన్, రెడ్ క్రాస్ జిల్లా సమన్వయకర్త డాక్టర్ బాలు

**సూర్య కామారెడ్డిజిల్లా ప్రతినిధి**



కామారెడ్డి జిల్లా సదాశినగర్ మండలం మల్లుపేట్ గ్రామానికి చెందిన ఏడు సంవత్సరాల చిన్నారి కల్యాణికి గుండె ఆపరేషన్ నిమిత్తమై సికింద్రాబాద్ లోని కిమ్స్ వైద్యశాలలో ఓ పాజిటివ్ రక్తం అవసరం కావడంతో సాఫ్ట్ వేర్ ఇంజనీర్లు సామల సంతోష్ రెడ్డి, రోహిత్,విక్రమ్ లు మానవతా దృక్పథంతో వెంటనే స్పందించి రక్తదానం చేయడం జరిగిందని ఐవిఎఫ్ సేవాదళ్ రాష్ట్ర చైర్మన్ రెడ్ క్రాస్ జిల్లా సమన్వయకర్త డాక్టర్ బాలు తెలియజేశారు. ఈ సందర్భంగా డాక్టర్ బాలు మాట్లాడుతూ ధర్మారావుపేట గ్రామానికి చెందిన సామల సంతోష్ రెడ్డి 47 వ సారి రక్తదానం చేయడమే కాకుండా తన తోటి సాఫ్ట్వేర్ ఉద్యోగులను కూడా రక్తదానంలో భాగస్వాములుగా చేయడం చిన్నారి ప్రాణాలను కాపాడడం కోసం ముందుకు రావడం అభినం దనీయమని అన్నారు,రక్తదాతలకు కృతజ్ఞతలు తెలియజేశారు.ఆపదలో ఉన్నవారికి సకాలంలో రక్తాన్ని అందజేయడం కోసం నిరంతరాయంగా పనిచేస్తున్నామని రక్త దానం చేయడానికి యువత ముందుకు రావాలని రక్త కొరత లేని సమాజం కోసం కృషి చేస్తామని అన్నారు.

# భాషా పరిజ్ఞానంతోనే ఆలోచనా విధానంలో మార్పు

### - జాతీయ స్థాయి కార్యశాల

**సూర్య కామారెడ్డి జిల్లా ప్రతినిధి**

పదాలు ప్రపంచాన్ని మారుస్తాయని, సరైన పదజాలం వ్యక్తి యొక్క ఆలోచనా దృక్పథాన్ని ప్రభావితం చేస్తుందని కామారెడ్డి ప్రభుత్వ ఆర్ట్స్ అండ్ సైన్స్ డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ కె. విజయ్ కుమార్ అన్నారు. సోమవారం కళాశాల ఆంగ్ల విభాగం ఆధ్వర్యంలో "వర్డ్స్ దట్ షేప్ ద వరల్డ్: హౌ వొకాబులరీ ఎఫెక్ట్స్ పర్సెప్షన్" అనే అంశంపై ఒకరోజు జాతీయ స్థాయి కార్యశాల ఘనంగా నిర్వహించారు. కళాశాల సమావేశ మందిరంలో ప్రిన్సిపల్ డాక్టర్ కె. విజయ్ కుమార్ జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ప్రపంచీకరణ నేపథ్యంలో ఆంగ్ల భాషపై పట్టు సాధించడం విద్యార్థులకు అత్యవసరమన్నారు. కంప్యూటర్ రంగంలోను, ఇతర వృత్తిపరమైన అవకాశాల్లోనూ ఆంగ్ల భాష ప్రావీణ్యం ఉన్నత శిఖరాలకు చేరుస్తుందని, ఈ




సదస్సు ద్వారా పొందిన జ్ఞానాన్ని విద్యార్థులు లక్ష్య సాధనలో ఉపయోగించుకోవాలని పిలుపునిచ్చారు. హైదరాబాద్‌కు చెందిన సీనియర్ ఆంగ్ల ఆచార్యులు డాక్టర్ బి. బ్రహ్మానందచారి ముఖ్య అతిథిగా హాజరై, పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరణాత్మక ఉపన్యాసం చేశారు. పదజాలం కేవలం మాట్లాడటానికే కాకుండా, ఒక విషయాన్ని మనం అర్థం చేసుకునే విధానాన్ని, సమాజం పట్ల మనకున్న అవగాహనను ఎలా మారుస్తుందో ఉదాహరణలతో వివరించారు. ఆంగ్ల భాషా కౌశలాలపై విద్యార్థులకు ప్రత్యేక శిక్షణ ఇచ్చారు. వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ కే. కిష్టయ్య మాట్లాడుతూ, ఏ రంగంలో రాణించాలన్నా భాషా పరిజ్ఞానం పునాది వంటిదని, భాషాభివృద్ధి ద్వారానే పరిపూర్ణ వ్యక్తిత్వ నిర్మాణం జరుగుతుందని అభిప్రాయపడ్డారు.ఈ సందర్భంగా రిసోర్స్ పర్సన్ డాక్టర్ బి.బ్రహ్మానంద చారిని ప్రిన్సిపల్ మరియు అధ్యాపక బృందం శాలువా, జ్ఞాపికతో ఘనంగా సత్కరించారు. ముందుగా ఆంగ్ల విభాగం అధిపతి డాక్టర్ పి.విశ్వప్రసాద్ ప్రారంభ ఉపన్యాసం చేస్తూ సదస్సు ఉద్దేశాన్ని వివరించారు. ఈ కార్యక్రమంలో సమన్వయకర్తలు అంకం జయప్రకాష్, డాక్టర్ జి. శ్రీనివాసరావు, అధ్యాపకులు పర్వీన్ ఫాతిమా, సత్యనారాయణ, ప్రభాకర్ గౌడ్, శ్రీనివాస్,అఫ్రీన్ ఫాతిమా, ఆరే శ్రీలత,అనిల్ కృష్ణ మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

# వాహనం దొంగిలించిన ఖైదీకి ఏడాది జైలు శిక్ష

**సూర్య బోధన్**

వాహనాన్ని, నగదును దొంగిలించి పరారైన కేసులో నిందితుడికి బోధన్ కోర్టు శిక్ష ఖరారు చేసింది. వివరాల్లోకి వెళితే ... నిజామాబాద్ సెంట్రల్ జైలులో శిక్ష అనుభవిస్తున్న కత్రోత్ జీవన్ (40) అనే ఖైదీ, జూన్ 29, 2025న బోధన్ లోని పెట్రోల్ బంక్ వద్ద విధులు నిర్వహిస్తుండగా, అక్కడ ఉన్న జైలు వాహనాన్ని (టిఎస్ 11 ఇడి 2415) మరియు రూ. 16,000 నగదును దొంగిలించి పరారయ్యాడు. దీనిపై బోధన్ టౌన్ పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదైంది. ఈ కేసును విచారించిన బోధన్ జ్యుడీషియల్ ఫస్ట్ క్లాస్ మెజిస్ట్రేట్ పూజిత సోమవారం నిందితుడు జీవన్‌ను దోషిగా తేల్చారు. ఒక సంవత్సరం కఠిన కారాగార శిక్ష మరియు రూ. 500 జరిమానా విధిస్తూ తీర్పునిచ్చారు. ఈ కేసులో సమర్థవంతంగా విచారణ జరిపిన ఎస్‌హెచ్‌వో వెంకట నారాయణ, ఎసఐలు బి. మనోజ్ కుమార్, భాస్కర్ చారి, ఏపీపీ రహీముద్దీన్, లైజన్ ఆఫీసర్ ప్రభు చరణ్, సి.డి.ఓలు సృజన్, నర్సింగ్‌లను సిపి అభినందించారు.

# పచ్చల నడుకుడాలో పరామర్శించిన అన్వేష్ రెడ్డి

**సూర్య వేల్పూర్**

వేల్పూర్ మండల కే సిక్స్ ఎన్సీఎన్ రిపోర్టర్ ఎస్ ఎం ప్రభు, మాతృమూర్తి లక్ష్మి మూడు రోజుల క్రితం పచ్చాల నడుకుడ గ్రామంలో మరణించడంతో తెలంగా ణ రాష్ట్ర సీడ్స్ కార్పొరేషన్ చైర్మన్ సుంకేట్ అన్వేష్ రెడ్డి వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు.ఈ సందర్భంగా వారి కుటుంబ సభ్యులను ఆప్యాయంగా పలకరించి వారి మాతృమూర్తి లక్ష్మికి నివాళులు అర్పించి ప్రగాఢ సానుభూతిని తెలిపారు. మనోధర్యంగా ఉండాలని కుటుంబ సభ్యులను ఓదార్చారు. సీడ్స్ కార్పొరేషన్ చైర్మన్ అన్వేష్ రెడ్డి తో పాటు పచ్చాల నడుకుడ కాంగ్రెస్ గ్రామ శాఖ అధ్యక్షులు గుడాల మోహన్, జిల్లా కిసాన్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు టక్కరి గంగాధర్, సాక్షి సీనియర్ రిపోర్టర్ కిషన్, అయ్యవార్ల వాసు, కాంగ్రెస్ సీనియర్ నాయకులు కృపల్, బోండ్ల గంగ భూమన్న, సదానందం,రిజ్వాన్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



# రాష్ట్ర స్థాయి పోటీలలో ప్రతిభ చాటి జిల్లాకు మంచి పేరు తేవాలి

### - కలెక్టర్ ఇలా త్రిపాఠి

**సూర్య నిజామాబాద్ జిల్లా ప్రతినిధి**

రాష్ట్ర స్థాయిలో నిర్వహిస్తున్న క్రీడా పోటీల్లో జిల్లాకు చెందిన బాలబాలికలు తమ ప్రతిభను చాటి నిజామాబాద్ ప్రతిష్టను పెంపొందించాలని కలెక్టర్ ఇలా త్రిపాఠి సూచించారు. ప్రత్యేక అవసరాలు కలిగిన బాలబాలికలకు పాఠశాల విద్యాశాఖ ఆధ్వర్యంలో హైదరాబాద్ లోని దోమలగూడలో మంగళవారం నుండి క్రీడా పోటీలు నిర్వహిస్తుండగా, నిజామాబాద్ జిల్లా నుండి 35 మంది బాలబాలికలతో కూడిన



బృందం ఈ పోటీల్లో పాల్గొనేందుకు సోమవారం బయలుదేరి వెళ్ళింది. ఈ సందర్భంగా సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయం వద్ద నుండి చిన్నారులు బయలుదేరి వెళ్తున్న ప్రత్యేక బస్సుకు కలెక్టర్ ఇలా త్రిపాఠి జెండా ఊపి, చిన్నారులకు ఆల్ ది బెస్ట్ అని విషెస్ తెలిపారు. రాష్ట్ర స్థాయి క్రీడల్లో రాణించి జిల్లాకు మంచి పేరు తేవాలని కలెక్టర్ ఆకాంక్షించారు. చిన్నారులను జాగ్రత్తగా తీసుకెళ్లాలని, క్రీడలు ముగిసిన అనతరం తిరిగి జాగ్రత్తగా తీసుకురావాలని అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో డీ.ఈ.ఓ అశోక్, భవిత కేంద్రాల కో-ఆర్డినేటర్ శ్రీనివాస్ రావు, ప్రత్యేక అవసరాలు కలిగిన చిన్నారులు, వారి తల్లిదండ్రులు, రిసోర్స్ పర్సన్లు పాల్గొన్నారు.

# తాండూర్ లో ఘనంగా ఎడ్లబండ్ల ప్రదర్శన

**సూర్య, నాగిరెడ్డిపేట్**

మహాశివరాత్రి ఉత్సవాలలో భాగంగా సోమవారం మండలంలోని త్రిలింగ రామేశ్వరాలయం వద్ద ఎడ్లబండ్ల ప్రదర్శనను గ్రామస్తులు కన్నుల పండువగా నిర్వహించారు. ఎడ్ల బండ్లను రంగులతో, రంగురంగుల చీరలతో అలంకరించి ఆలయం చుట్టూ ఐదు సార్లు ప్రదక్షిణలు నిర్వహించి అమ్మవారికి మొక్కులు చెల్లించుకున్నారు. ఎడ్లబండ్ల ప్రదర్శనలో భాగంగా, ఐదు ఎడ్లబండ్లతో పాటు, 16 ట్రాక్టర్లను ఆలయం చుట్టూ ప్రదక్షిణ నిర్వహించారు. ప్రతి ఏటా మహాశివరాత్రి పర్వదినం సందర్భంగా త్రిలింగ



రామేశ్వర ఆలయం వద్ద మూడు రోజులపాటు ఆలయ కమిటీ ఆధ్వర్యంలో జాతర ఉత్సవాలను ఘనంగా నిర్వహిస్తారు. మొదటి రోజు ఎడ్లబండ్ల ప్రదర్శన, రెండవ రోజు రథోత్సవం, మూడవరోజు పూర్ణాహుతి కార్యక్రమాలు జరుగుతాయి. శివరాత్రి ఉత్సవాలను తిలకించేందుకు తాండూర్ పరిసర గ్రామాలతో పాటు, వివిధ గ్రామాల ప్రజలు అధిక సంఖ్యలో తరలి వచ్చి ఉత్సవాలను తిలకిస్తారు. మహాశివరాత్రి ఉత్సవాల కోసం ఆలయ కమిటీ సభ్యులు భక్తులకు అన్ని రకాల సౌకర్యాలు ఏర్పాటు చేశారు. సోమవారం జరిగిన ఎడ్లబండ్ల ప్రదర్శనలో తాండూరు గ్రామ సర్పంచ్ యాదగౌడ్, అక్కంపల్లి సర్పంచ్ వెంకాగౌడ్, వెంకంపల్లి సర్పంచ్ చిలుకూరి జ్యోతి సురేందర్ రెడ్డి, చీనూరు సర్పంచ్ మురళి గౌడ్, నాయకులు సంగయ్య, రాజు, భీమ్ రెడ్డి, సంజీవులు, హనుమంత్ రెడ్డి, ఆలయ కమిటీ చైర్మన్ దత్తు, సభ్యులు, భక్తులు పాల్గొన్నారు.

# కామారెడ్డి మున్సిపాలిటీలో అవినీతి లేని పాలన కొనసాగిస్తాం

**- కామారెడ్డి ఎమ్మెల్యే కె.వి.ఆర్**



**సూర్య కామారెడ్డి జిల్లా ప్రతినిధి**

తెలంగాణలో జరిగిన మున్సిపల్ ఎన్నికల్లో భాగంగా కామారెడ్డి మున్సిపాలిటీలో గతంలో లేని విధంగా ఈసారి 16 మంది కౌన్సిలర్లతో ప్రధాన ప్రతిపక్షంగా బిజెపి పార్టీ వ్యవహరి స్తుందని అవినీతి లేని మున్సిపాలిటీగా తీర్చిదిద్దడానికి మా కౌన్సిలర్లు కృషి చేస్తారని కామారెడ్డి ఎమ్మెల్యే కాటిపల్లి వెంకటరమణారెడ్డి అన్నారు. మున్సిపల్ కౌన్సిలర్లు ప్రమాణ స్వీకారం చేసిన అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ గతంలో ఎనిమిది మంది మున్సిపల్ కౌన్సిలర్ ఉండగా అవినీతికి తావు లేకుండా మాకు కౌన్సిలర్లు కృషి చేశారని ఈసారి తాను ఎమ్మెల్యే అయిన తర్వాత బిజెపి పార్టీ మరింత పట్టు సాధించిందని ప్రస్తుతం 16 మంది వార్డ్ కౌన్సిలర్ గా గెలిచిన తమ బిజెపి పార్టీ ఇకముందు కామారెడ్డి మున్సిపాలిటీలో ఎలాంటి అవినీతి కార్యకలా పాలకు తావు లేకుండా కృషి చేస్తామని అవినీతి జరిగితే అధికారుల పై చర్యలు తీసుకుంటా మన్నారు. సామాన్య ప్రజలకు న్యాయం జరిగే విధంగా బిజెపి కౌన్సిలర్ కృషి చేస్తారని ఆయన పేర్కొన్నారు. భవిష్యత్తులో పూర్తిస్థాయి మెజార్టీతో మున్సిపల్ చైర్ పర్సన్ తో పాటు అన్ని పదవులు తమ బిజెపి పార్టీకి దక్కుతాయని తెలిపారు. బిజెపి కౌన్సిలర్లు పదవి ప్రమాణ స్వీకారం చేసిన అనంతరం తిరిగి బిజెపి పార్టీ కార్యాలయానికి వెళ్లి కామారెడ్డి ఎమ్మెల్యే ను ఘనంగా సన్మానిం చారు.కామారెడ్డి మున్సిపాలిటీ లో ఇకనుండి అవినీతికి తావు ఉండదు అని, అవినీతికి అధికారులు సహకరిస్తే చర్యలు తీసుకుంటామన్నారు. ఆయన వెంట కామారెడ్డి పట్టణానికి చెందిన ప్రధాన అవార్డుల కౌన్సిలర్లు తదితరులు ఉన్నారు.

# రోడ్డు ప్రమాదం లో తీవ్రంగా గాయపడిన కానిస్టేబుల్ ను పరమర్శించిన పోలీస్ కమీషనర్

**సూర్య ఇందూర్**



జిల్లా పాస్ పోర్ట్ కార్యాలయం లో విధులు నిర్వహించే పోలీస్ కానిస్టేబుల ఎన్. గంగా ప్రసాద్ రోడ్డు ప్రమాదంలో గాయపడిన వెంటనే త్వరిత్తగతినా జిల్లా మెడికవర్ హాస్పిటల్ నిజామాబాదు యందు చికిత్స కోసం చేర్పించారు.చికిత్స పొందుతున్న అట్టి కానిస్టేబుల్ ను పోలీస్ కమీషనర్ పి. సాయి చైతన్య, పరామర్శించారు.ఈ సందర్భంగా పోలీస్ కమీషనర్ ప్రసాద్ ఆరోగ్య పరిస్థితి గురించి వైద్యులను అడిగి తెలుసు కున్నారు. అతనికి మెరుగైన వైద్యం అందించాలని ఆదేశించారు. బాధితుడి కుటుంబ సభ్యులతో మాట్లాడి , వారికి ధైర్యం చెప్పారు. చికిత్సకు సంబంధించి పోలీస్ శాఖ నుండి పూర్తి సహాయ సహకారాలు ఉంటాయని పోలీస్ కమీషనర్ భరోసా ఇచ్చారు. ఈ సందర్భంగా మెడికవర్ హాస్పిటల్ కు చెందిన డాక్టర్ ప్రశాంత్ (పలమనాలజిస్ట్), డాక్టర్ మణిదీప్ రెడ్డి (ఆర్తోపెడిక్ సర్జన్), డాక్టర్ వసు ( అనాస్తిషియా ) , జిల్లా స్పెషల్ బ్రాంచ్ ఎస్సై సంతోష్ రెడ్డి తదితరులు పాల్గొనడం జరిగింది.

# ఆర్మూర్ మున్సిపల్ చైర్ పర్సన్ గా గోనె లహరి.. వైస్ చైర్మన్ గా కట్పల్లి వెంకట్ రెడ్డి

**- ప్రమాణ స్వీకారం చేయించిన సబ్ కలెక్టర్**







**సూర్య ఆర్మూర్ ప్రతినిధి**


ఆర్మూర్ మున్సిపల్ చైర్ పర్సన్ గా గోనే లహరి ఎన్నికయ్యారు సోమవారం మున్సిపల్ కార్యాల యంలో ఏర్పాటు చేసిన ప్రత్యేక సమావేశంలో సబ్ కలెక్టర్ అభిజ్ఞాన్ మాల్వియా ఆమె చేత ప్రమాణ స్వీకారం చేయించారు పట్టణంలోని 15 వ వార్డు నుండి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థినిగా పోటీ చేసి విజయం సాధించారు అదేవిధంగా మున్సిప ల్ వైస్ చైర్మన్ గా కాట్పల్లి వెంకటరెడ్డి ఎన్నిక య్యారు. మెజారిటీ కాంగ్రెస్ పార్టీ కౌన్సిలర్లు బలపరచడంతో ఎంపిక సుగమనమైంది. కాగా టిఆర్ఎస్ పార్టీ కి చెందిన డి చెల్లి శారద చైర్ పర్సన్, వైస్ చైర్మన్ పదవి కోసం నామినేషన్ వేశారు. కానీ మెజారిటీ కౌన్సిలర్లు లేకపోవడంతో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిని గోనె



లహరి ఎంపికయ్యారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్ పర్సన్ గా ఎంపికైన గోనెల హరి మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ పెద్దలు నాపై ఉంచిన నమ్మకాన్ని వమ్ము చేయకుండా ఆర్మూర్ అభివృద్ధికి పూర్తి కృషి చేస్తానన్నారు 15వ వార్డులో నేను గెలవడానికి కారణమైన ఓటర్లు అందరికీ ధన్యవాదాలు తెలిపారు మొదటిసారి ఎన్నికల్లో పోటీ చేసి గెలిచి చైర్ పర్సన్ పదవి వచ్చినందుకు ఎంతో సంతోషంగా ఉందన్నారు. రాజకీయాలకతీతంగా అభివృద్ధిలో పాలుపం చుకుంటానని స్పష్టం చేశారు. సీఎం రేవంత్ రెడ్డి, టీపీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్, ప్రభుత్వ సలహాదారుడు సుదర్శన్ రెడ్డి, ఆర్మూర్ నియోజకవర్గ ఇన్చార్జ్ వినయ్ రెడ్డిలకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. అనంతరం వైస్ చైర్మన్ వెంకటరెడ్డి మాట్లాడుతూ ఆర్మూర్ ప్రజల సమస్యలను నా సమస్యగా తీసుకొని బాధ్యతా యుతంగా నెరవేరుస్తానని హామీ ఇచ్చారు. తన గెలుపుకు కారణమైన వార్డు ఓటర్లందరికి కృత జ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా ఆర్మూర్ ఎసిపి వెంకటేశ్వర రెడ్డి ఆధ్వర్యంలో పూర్తిస్థాయి బందోబస్తు ఏర్పాటు చేశారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ముందు జాగ్రత్తలు చేపట్టారు. కాంగ్రెస్ కౌన్సిలర్ల మధ్య రగడ... మున్సిపల్ వైస్ చైర్మన్ విషయమై అధిష్టానం చెప్పింది ఒకటి చేసింది ఒకటి అంటూ కాంగ్రెస్ కౌన్సిలర్ల మధ్య మాటల యుద్ధం జరిగింది. హైదరాబాద్ లో జరిగిన అధిష్టాన పెద్దలు సూచించిన వారు కాకుండా పేర్లు మారాయని ఆరోపించారు. 24వ వార్డు కౌన్సిలర్ మేడిదాల రవి గౌడ్, 34వ వార్డు కౌన్సిలర్ నర్మే నవీన్, 35వ వార్డ్ కౌన్సిలర్ సడక్ వినోద్ ల మధ్య మాటలు జరిగాయి. అధిష్టాన పెద్దలు చెప్పింది ఒకటి చేసింది ఒకటి అని బాహాటంగానే ఆరోపించడం గమనార్హం. గత ప్రభుత్వ హాయంలో వైస్ చైర్మన్ పదవిని మైనారిటీ వర్గానికి చెందిన సభ్యులకు కేటాయించారు. కానీ కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో మైనారిటీలకు మొండి చేయి చూపించారని విమర్శించారు.

# బోధన్ మునిసిపల్ చైర్‌పర్సన్‌గా తూము పద్మశరత్ రెడ్డి ఎన్నిక వైస్ చైర్మన్‌గా మీరు ఇలియాజ్ అలీ

**సూర్య బోధన్**



బోధన్ మున్సిపల్ చైర్‌పర్సన్‌గా రెండోసారి తూము పద్మశరత్ రెడ్డిని ఎన్నుకోవడం జరిగింది. వైస్ చైర్మన్ ఎంఐఎం పార్టీకి చెందిన మీరు ఇలియాజ్ అలీని ఎన్నుకున్నారు. ముందుగా కౌన్సిలర్ గరిష్ట సభ్యులతో సబ్ కలెక్టర్ వికాస్ ప్రమాణ స్వీకారం చేయించి చైర్మన్ వైస్ చైర్మన్ ఎన్నికలను ప్రక్రియ ప్రారంభించారు. కాంగ్రెస్ పార్టీకి చెందిన కౌన్సిలర్ 17, ఎంఐఎం పార్టీకి చెందిన 12 కౌన్సిలర్‌లు, బిఆరఎస్ పార్టీకి చెందిన 4 కౌన్సిలర్‌లు ఈ ఎన్నికల్లో పాల్గొన్నారు. బిజెపి నుంచి గెలిచిన ముగ్గురు అలాగే బిఆరఎస్ నుంచి ఒకరు ఈ ఎన్నికల్లో పాల్గొనలేదు. మున్సిపల్ చైర్మన్ ఎన్నికల్లో ఎంఐఎం పార్టీ కౌన్సిలర్లతో కాంగ్రెస్ పార్టీ చైర్మన్ పీఠం కైవసం చేసుకుంది. 17 మంది కాంగ్రెస్ పార్టీ కౌన్సిలర్లు గెలవడం జరిగింది. అలాగే ఎంఐఎం పార్టీ నుండి 12 కౌన్సిలర్లు మద్దతు తెలిపారు. ఇండిపెండెంట్ నుంచి గెలిచిన అభ్యర్థి కూడా కాంగ్రెస్ పార్టీలో ఏరారు. ఎక్స్ అఫీషియో ఓటుగా బోధన్ ఎమ్మెల్యే మాజీ మంత్రి ప్రభుత్వ ముఖ్య సలహాదారులు పొద్దుటూరు సుదర్శన్ రెడ్డి ఈ మున్సిపల్ చైర్మన్ ఎన్నికల్లో పాల్గొనడం జరిగింది. అధికార పార్టీ కాంగ్రెస్ 31 ఓట్లు రావడంతో చైర్మన్ ఎన్నికను ఏకగ్రీవం చేశారు. కార్యక్రమంలో సబ్ కలెక్టర్ మున్సిపల్ కమిషనర్ జాదవ్ కృష్ణ బోధన్ ఎసిపి శ్రీనివాస్ టౌన్ సిఐ వెంకట్ నారాయణ రూరల్ సీఐ విజయబాబు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు ఎంఐఎం పార్టీ కార్యకర్తలు, బిఆరఎస్ కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# కాంగ్రెస్ ఆధిపత్యం... మున్సిపాలిటీపై పట్టు

**సూర్య బాన్సువాడ**





ముస్లిమీన్ (ఎంఐఎం)

బాన్సువాడ మున్సిపాలిటీ పై కాంగ్రెస్ పట్టు సాధించింది ఈ నెల 11న జరిగిన మున్సిపల్ ఎన్నికల్లో మొత్తం 19 వార్డులకు గాను 11 వార్డుల్లో ఇండియన్ నేషనల్ కాంగ్రెస్ కౌన్సిలర్లు విజయం సాధించారు. అధిష్టానం నిర్ణయం మేరకు చైర్మన్, వైస్ చైర్మన్ పదవులకు ఎలాంటి ప్రతిపక్ష పోటీ లేకపోవడంతో ఎన్నిక ఏకగ్రీవంగా జరిగింది. సోమవారం సబ్ కలెక్టర్ చేతుల మీదుగా ప్రమాణ స్వీకారం జరిగిందిఎన్నికల అధికారి, సబ్ కలెక్టర్ కిరణ్మయి నూతన కౌన్సిలర్లతో పాటు చైర్మన్ కాసుల విజయ బాలరాజ్, వైస్ చైర్మన్ రేష్మ ఎజాజ్‌లతో అధికారికంగా ప్రమాణ స్వీకారం చేయించా రు.చైర్మన్ ఎన్నికకు ఆల్ ఇండియా మజ్లి స్-ఇ- ఇత్తె హాద్-ఉల్- ముస్లిమీన్ (ఎంఐఎం) పార్టీ మద్దతు ప్రకటించింది. బాన్సువాడ అభివృద్ధే లక్ష్యం చైర్మన్ విజయ.ఈ సందర్భంగా చైర్మన్ కాసుల విజయ బాలరాజ్ మాట్లాడు తూబాన్సువాడ మున్సిపాలి టీని అన్ని రంగాల్లో అభివృద్ధి చేయడమే ప్రధాన లక్ష్యం..కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు ప్రజలకు నేరుగా అందేలా కృషి చేస్తాను" అని హామీ ఇచ్చారు. ప్రజలకు అందుబాటులో ఉంటాం -- వైస్ చైర్మన్ రేష్మ ఎజాజ్.వైస్ చైర్మన్ రేష్మ ఎజాజ్ మాట్లాడుతూ స్థానిక ఎమ్మెల్యే పోచారం శ్రీనివాస్ రెడ్డి డీసీసీబీ మాజీ చైర్మన్ పోచారం భాస్కర్ రెడ్డి సహకా రంతో ప్రజలకు ప్రభుత్వ ఫలాలు అందిం చేందుకు కృషి చేస్తానన్నారు తన ఎన్నికకు సహకరించిన ప్రతి కాంగ్రెస్ నాయకుడికి కృతజ్ఞతలు తెలిపారు. భారీ పోలీస్ బందోబస్తు..ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా స్టేషన్ హౌస్ అధికారి తుల శ్రీధర్ ఆధ్వర్యంలో పోలీసు బందోబస్తు ఏర్పాటు చేశారు.

# పార్టీ విధేయులకే పట్టం

**- మున్సిపల్ చైర్మన్ గా బోధిరే నాగమణి,వైస్ చైర్మన్ గా సంటి లత**

**సూర్య,భీమ్‌గల్**





పార్టీ విధేయులకే కాంగ్రెస్ పార్టీ పట్టం కట్టింది.మున్సిపల్ చైర్మన్ గా బోదిరే నాగమణి ప్రమాణ స్వీకారం చేశారు. ఇవాళ ఉదయం క్యాంపు నుండి బాల్కొండ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి ముత్యాల సునిల్ కుమార్ ఆధ్వర్యంలో నేరుగా మున్సిపల్ కార్యాలయానికి చేరుకున్నారు. మున్సిపల్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో మున్సిపల్ చైర్మన్ గా 6 వ వార్డు కౌన్సిలర్ బోదిరే నాగమణి, వైస్ చైర్మన్ గా 10వ వార్డు కౌన్సిలర్ సంటి లతను ఎన్నుకున్నారు.మొదటి మూడు ఏండ్లు చైర్మన్ గా బోదిరే నాగమణి, చివరి రెండేండ్లు చైర్మన్ గా ఒకటో వార్డు కౌన్సిలర్ ఆరెపల్లి శ్రీజ నాగేంద్ర, వైస్ చైర్మన్ గా మొదటి రెండేండ్లు సంటి లత, చివరి మూడేండ్లు రెండో వార్డు కౌన్సిలర్ పర్శ కుశలత పదవి కాలం చేసేలా కాంగ్రెస్ పార్టీ అధిష్టానం నిర్ణయం తీసుకున్నట్టు తెలిసింది.

# ఎల్లారెడ్డి మున్సిపల్ పీఠంపై పద్మవికాసం..

**- వైస్ చైర్మన్‌గా మత్తమాల భాగ్యవతి - చైర్మన్‌గా 10వ వార్డు కౌన్సిలర్ పద్మ శ్రీకాంత్ ఎన్నిక**

**- ఎమ్మెల్యే మదన్ మోహన్ రావు ఎక్స్-అఫీషియో ఓటు వినియోగం- సంబరాల్లో మునిగిపోయిన కాంగ్రెస్ శ్రేణులు**

**సూర్య ఎల్లారెడ్డి**


తుమ్మల గాయత్రి, మంచిర్యాల మహేశ్వరి, కౌసర్ ఉన్నీసా, దుంపల మంజుల


అట్కూరి చంద్రయ్య, సయ్యద్ గఫార్, మత్తమాల భాగ్యవతి, సిద్ది శ్రీధర్

ఎల్లారెడ్డి మున్సిపాలిటీ చైర్మన్ ఎన్నికపై గత కొద్దిరోజులుగా నెలకొన్న ఉత్కంఠకు తెరపడింది.మున్సిపల్ నూతన చైర్మన్‌గా పదవ వార్డు కౌన్సిలర్ పద్మ శ్రీకాంత్, వైస్ చైర్మన్‌గా మత్తమాల భాగ్యవతి ఎన్నికయ్యారు. సోమవారం మధ్యాహ్నం మున్సిపల్ కార్యాలయంలో రిటర్నింగ్ అధికారి, ఎల్లారెడ్డి ఆర్డీవో పార్థసింహారెడ్డి, మున్సిపల్ కమిషనర్ మహేష్ కుమార్, ఆధ్వర్యంలో జరిగిన ప్రత్యేక సమావేశం లో కౌన్సిలర్లు వీరిని మెజారిటీతో ఎన్నుకున్నారు.సోమవారం ఉదయం నూతనంగా ఎన్నికైన 12 మంది వార్డు కౌన్సిలర్లు దైవసాక్షిగా పదవీ ప్రమాణ స్వీకారం చేశారు.అనంతరం మధ్యాహ్నం 12:30 గంటలకు చైర్మన్, వైస్ చైర్మన్ ఎన్నిక ప్రక్రియ ప్రారంభమైంది.చైర్మన్ రేసులో తొలుత మత్తమాల భాగ్యవతి పేరు బలంగా వినిపించినప్పటికీ, చివరి నిమిషంలో రాజకీయ సమీకరణాలు మారాయి.మెజారిటీ కౌన్సిలర్లు 10వ వార్డుకు చెందిన పద్మ శ్రీకాంత్ వైపు మొగ్గు చూపడంతో  చైర్మన్‌గా ఎంపికయ్యారు.అదే సమయంలో మత్తమాల భాగ్యవతిని వైస్. చైర్ పర్సన్ గా కౌన్సిల్ నిర్ణయం తీసుకుంది.స్థానిక ఎమ్మెల్యే మదన్ మోహన్ రావు తన ఎక్స్-అఫీషియో ఓటును వినియోగించుకున్నారు.కాంగ్రెస్ పార్టీ స్పష్టమైన ఆధిపత్యం ప్రదర్శించడంతో పద్మ శ్రీకాంత్, భాగ్యవతిల ఎన్నిక లాంఛనమైంది.వీరి ఎన్నికను రిటర్నింగ్ అధికారి అధికారికంగా ప్రకటించగానే మున్సిపల్ కార్యాలయం వెలుపల కాంగ్రెస్ శ్రేణులు బాణసంచా కాల్చి, మిఠాయిలు పంపిణీ చేస్తూ భారీ ఎత్తున సంబరాలు జరుపుకున్నారు.

**అభివృద్ధిలో రాజీ పడబోం...!**

**- ఎమ్మెల్యే మదన్మోహన్ రావు**

ఈ సందర్భంగా ఎమ్మెల్యే మదన్ మోహన్ రావు తన ఎక్స్-అఫీషియో ఓటును వినియోగించుకున్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.... కాంగ్రెస్ పార్టీ ప్రజాస్వామ్య పద్ధతిలో ఎన్నికలను పూర్తి చేసిందని,పట్టణ అభివృద్ధికి కొత్త పాలకవర్గం అంకితభావంతో పనిచేయాలని సూచించారు.ఎల్లారెడ్డి మున్సిపాలిటీని అన్ని రంగాల్లో ఆదర్శంగా తీర్చిదిద్దడమే మా లక్ష్యం,కులమతాలకు అతీతంగా, అర్హులైన ప్రతి పేదవాడికి ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందేలా చూస్తాం. ప్రజలు మాపై ఉంచిన నమ్మకాన్ని వమ్ము చేయకుండా నిరంతరం వార్డుల్లో పర్యటిస్తూ సమస్యలను పరిష్కరిస్తాం అని ఎమ్మెల్యే స్పష్టం చేశారు. ఎల్లారెడ్డి నియోజకవర్గంలో మున్సిపల్ పట్టణాన్ని సుందరీ కారణంగా రూపుదిద్దడానికి ప్రభుత్వం నుండి 18 కోట్ల రూపాయల నిధులు మంజూరయ్యాయని త్వరలోనే ఎల్లారెడ్డి పురపాలక భవనం నిర్మాణం చేపడతామని ఎల్లారెడ్డి పట్టణం అభివృద్ధి బాటలో నడుస్తుందని ఎక్కడినుండో రాష్ట్ర నాయకులు వచ్చి ఎల్లారెడ్డి ప్రజలను మభ్యపెట్టడానికి ప్రయత్నం చేశారు అయినా ప్రజలు ప్రభుత్వానికి పట్టం కట్టి అభివృద్ధి వైపే అడుగులు వేశారని ఎమ్మెల్యే మదన్మోహన్ ధీమా వ్యక్తం చేశారు. ఎల్లారెడ్డి పట్టణంలో ప్రధానంగా ఆగిన బస్టాండ్ ఇంటిగ్రేటెడ్ మార్కెట్ 100 పడక ఆసుపత్రి మినీ ట్యాంక్ బండ్ పార్క్ ప్రతి వార్డులో మృతి కాలువలు ప్రధాన రహదారులు సిసి రోడ్లు వీధిలైట్లు వంటి పనులను ప్రజలకు ఎటువంటి అవస్థలు తలెత్తకుండా కృషి చేస్తామని ఎమ్మెల్యే మదన్మోహన్ అన్నారు. కాంగ్రెస్ పార్టీపై తనపై నమ్మకంతో ఎల్లారెడ్డి పట్టణ ప్రజలు 60 శాతం కాంగ్రెస్ పార్టీ గుర్తుకు ఓట్లేసి తమ అభ్యర్థులను గెలిపించినందుకు  వారందరికీ ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు.

**అభివృద్ధే మా లక్ష్యం... పద్మ శ్రీకాంత్,**

చైర్మన్, వైస్ చైర్మన్‌లుగా బాధ్యతలు చేపట్టిన అనంతరం ఆయన వారు ఇరువురు మాట్లాడుతూ... తమపై నమ్మకంతో ఈ బాధ్యతను అప్పగించిన ఎమ్మెల్యే మదన్ మోహన్ రావుకు,తోటి కౌన్సిలర్లకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.ఎల్లారెడ్డి మున్సిపాలిటీలోని అన్ని వార్డుల సమగ్ర అభివృద్ధే తమ లక్ష్యమని, ప్రజలకు అందుబాటులో ఉంటూ సమస్యల పరిష్కారానికి నిరంతరం కృషి చేస్తామని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ అధికారులు, వివిధ పార్టీల నాయకులు, నూతన కౌన్సిలర్లు పాల్గొన్నారు.

**వైస్ చైర్మన్ మతమాల భాగ్యవతి**

ఎల్లారెడ్డి పురపాలక పట్టణంలో వైస్ చైర్మన్ గా నన్ను ఎన్నిక చేసిన నాతోటి కౌన్సిల్ సభ్యులకు ఎల్లారెడ్డి శాసనసభ్యులు మదన్మోహన్ కు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. ఎల్లారెడ్డి పట్టణం అభివృద్ధికి తనవంతు కృషి చేస్తానని ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎన్నికల రిటర్నింగ్ అధికారి ఎల్లారెడ్డి ఆర్డిఓ పార్థసింహారెడ్డి ఎల్లారెడ్డి మున్సిపల్ కమిషనర్ మహేష్ కుమార్ ఎల్లారెడ్డి తాసిల్దార్ ప్రేమ్ కుమార్, నూతనంగా ఎన్నికైన కౌన్సిలర్లు తదితరులు పాల్గొన్నారు.

# నిజామాబాద్ మేయర్ గా ఉమారాణి....

**సూర్య నిజామాబాద్ జిల్లా ప్రతినిధి**



నిజామాబాద్ నగర పాలక సంస్థ మేయర్ గా కాంగ్రెస్ నుంచి 49వ డివిజన్ లో గెలుపొందిన కూరగాయల ఉమారాణి సోమవారం ఎన్నిక య్యారు. ముదిరాజ్ సామాజిక వర్గానికి చెందిన ఆమె భర్త కరాటే రమేశ్,టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్ కు నమ్మిన బంటుగా ఉన్నారు.ఎన్నికకు హాజరైన మెజారిటీ సభ్యులు ఆమెకు మద్దతు తెలిపారు. ఎమ్మెల్సీ మహేశ్ కుమార్ గౌడ్,రూరల్ ఎమ్మెల్యే భూపతి రెడ్డి ఆమెకు ఎక్స్ అఫిషియోగా ఓటు వేశారు. నిజామాబాద్ కార్పొరేషన్ ఛైర్ పర్సన్ గా ఉమారాణి ఎన్నికయ్యారు.ఈ మేరకు సభ్యులు చేతులెత్తి ఆమెను ఎన్నుకున్నారు. ఉదయం 11 గంటలకు మున్సిపల్ ఎన్నికల్లో కార్పొరేటర్లతో ఆర్డీవో ప్రమాణస్వీకారం చేయించారు. అనంతరం మేయర్ ఎన్నిక నిర్వహించారు...కూరగాయల ఉమారాణి నేపథ్యమిది..నగరంలోని 49వ డివిజన్ కసాబ్ గల్లి లో నివాసముండే కూరగాయల రమేష్ కరాటే రమేష్ గా సుపరిచితుడు. ఆయన సతీమణి కూరగాయల ఉమారాణి.అయితే పీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్, కూరగాయల రమేశ్ ఇద్దరూ మంచి మిత్రులు.కరాటేలో రమేష్ బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ దగ్గర శిక్షణ పొందారు.అలాగే కాంగ్రెస్ లోనూ కొన్నేళ్లుగా కొనసాగుతున్నారు. బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ నేర్పిన కరాటే విద్యతో ఇప్పటికీ రమేష్ కరాటే శిక్షణ ఇస్తూ ఉన్నారు. అనేకమంది క్రీడాకారులను జాతీయస్థాయి వరకు తీసుకెళ్లారు. ఈ నేపథ్యంలో రమేష్ సతీమణి కూరగాయల ఉమారాణిని ప్రస్తుతం 49వ వార్డు కాంగ్రెస్ అభ్యర్థిని నుంచి నిలబడి విజయం సాధించింది. ముదిరాజ్ సంఘం జిల్లా అధ్యక్షుడిగా కూడా కూరగాయల రమేష్ పనిచేస్తున్నారు.గత మున్సిపల్ ఎన్నికల్లో ఆయన కార్పొరేటర్గా నిలబడి ఓడిపోయారు. ఈసారి ఆయన భార్య నిలబడి ఏకంగా ఛైర్పర్సన్ పీఠాన్ని దక్కించుకున్నారు.

## కంచర్లలో వెంకీ ఫ్రెండ్స్ అన్నదాన కార్యక్రమం

**సూర్య- బిక్కనూర్**

మండలంలోని కంచర్ల గ్రామ ంలో మహాశివరాత్రి పర్వది నాన్ని పురస్కరిం చుకొని ఉపవాస దీక్షలు ఉన్న గ్రామ స్తుల కోసం సోమవారం వెంకీ ఫ్రెం డ్స్ యూత్ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సంద ర్భం గా యూత్ క్లబ్ సభ్యులు మాట్లాడుతూ ప్రతి సంవత్సరం శివ రాత్రి మరు సటి రోజు గ్రామంలో అన్నదాన కార్యక్రమం నిర్వహిస్తు న్నట్లు, అలాగ సామాజిక సేవా కార్యక్రమాలను పెద్ద ఎత్తున చేపట్టనున్నట్లు వారు వివరి ంచారు.

## సర్పంచ్, ఉప సర్పంచ్‌లకు బాల్యమిత్రుడి సన్మానం

**సూర్య రాజంపేట**

రాజంపేట గ్రామంలో కొత్తగా ఎన్నికైన సర్పంచ్ దుబ్బని శ్రీకాంత్, ఉపసర్పంచ్ ఇమ్రాన్ అలీని వారి చిన్ననాటి స్నేహితుడు సోమనాథ్ శర్మ సన్మానించారు. బాల్యమిత్రులుగా కలిసి ఎదిగిన ఇద్దరు ప్రజాప్రతినిధులకు పూలమాలలు వేసి శాలువాలతో సత్కరించారు. ఈ సందర్భంగా గ్రామాభి వృద్ధికి కృషి చేసి ప్రజల విశ్వాసాన్ని నిలబెట్టుకోవాలని ఆకాంక్షించారు. సర్పంచ్ శ్రీకాంత్, ఉపసర్పంచ్ ఇమ్రాన్ అలీ గ్రామ ప్రజలకు న్యాయం చేస్తూ పారదర్శక పాలన అందిస్తామని తెలిపారు.

## హర హర మహాదేవ అంటూ అగ్ని గుండాలలో నుండి నడిచిన భక్తులు

**సూర్య ఎల్లారెడ్డి**



ఎల్లారెడ్డి పట్టణ కేంద్రంలో స్థానిక నీలకంఠేశ్వరాలయంలో మహాశివరాత్రి నీ పురస్కరించుకొని సోమవారం ఉదయం 6 గంటలకు ఆలయ పూజారి సంగప్ప, మటన్ శంకరప్ప, మటన్ శేఖర్ అప్ప ఆధ్వర్యంలో అగ్ని గుండాలను ఏర్పాటు చేశారు ఆదివారం రాత్రి నీలకంటేశ్వర ఆలయంలో భక్తులు భజనలు కార్యక్రమాల తర్వాత లింగోద్భవం అనంతరం సోమవారం ఉదయం అగ్నిగుండాల నుండి భక్తులు హర హర మహాదేవ అంటూ నడిచారు అనంతరం ఆలయ పూజారులు మాట్లాడుతూ మహాశివరాత్రిని పురస్కరించుకొని ఏర్పాటు చేసినట్లు భక్తులు తమ కోరికలు నెరవేర్చుకోవడానికి ఈ అగ్నిగుండాల నుండి నడిచారని గుండాల నుండి నడిస్తే భూతప్రేత పిచాచాల భయం నుండి తొలగి ఆరోగ్యంగా ఉంటారని ఆయన అన్నారు అనంతరం సాయంత్రం ఎడ్లబండ్ల ప్రదర్శన జరిపించినట్లు తెలిపారు ఈ కార్యక్రమంలో ఎల్లారెడ్డి చుట్టుపక్కల గ్రామాల నుండి భక్తులు తరలివచ్చినట్లు తెలిపారు

## లింగంపల్లి కుస్తీ విజేత నాందేడ్ రాంసింగ్

**సూర్య లింగంపేట్**



లింగంపేట్ మండలంలోని లింగంపల్లి ఖుర్ధ గ్రామంలోని సోమవారం గ్రామ అభివృద్ధి కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించిన కుస్తీ పోటీలో నాందేడ్ కు చెందిన రాంసింగ్ విజేతగా నిలువగా,ద్వితియ స్థానంలో పిట్లం మండలం మార్థండకు చెందిన ప్రవీణ్ నిలిచారు.వీరికి లింగంపేట్ ఎస్సై దిలీప్ కుమార్, గ్రామ సర్పంచ్ ప్రత్యూష సాయిరాం గోకుల్,గ్రామ అభివృద్ధి కమిటీ సభ్యుల చేతులమీదుగా ప్రైజ్ మనీ అందజేశారు.శివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని మల్లారం హనుమన్ ఆలయం వద్ద నిర్వహించిన కుస్తీ పోటీలు రసవత్తరంగా కొనసాగాయి.కుస్తీ విజేతకు 3000/-వేల రూపాయల ప్రైజ్ మనీ,ద్వితీయ స్థానంలో నిలిచిన కుస్తీ వీరుడికి 1500/-వందల ప్రైజ్ మనీ అందజేశారు.ఈ కార్యక్రమంలో గాలం అంజయ్య,పెంటయ్య,కొత్త పోచయ్య,హన్మాండ్ల రాఘపతి,కోల రాజు,సౌడం నారాయణ,గ్రామస్థులు, యువకులు పాల్గొన్నారు.

## ఇంట్లో నుంచి బీరువాను నగదును ఎత్తుకెళ్లిన దొంగలు

**సూర్య, కామారెడ్డిజిల్లా ప్రతినిధి ఫిబ్రవరి**

కామారెడ్డి పట్టణ శివారులోని పాత ఎస్పీఆర్ కాలనీలో సోమవారం దొంగతనం జరిగింది. ఓ ఇంట్లో నుంచి ఒక బీరువాను, కొంత నగదును గుర్తు తెలియని వ్యక్తులు దొంగతనం చేశారని దేవునిపల్లి ఎస్సై రంజిత్ తెలిపారు. సీసీ కెమెరాలో రికార్డు అయిన ఫుటేజ్ ఆధారంగా గాలింపు చర్యలు చేపట్టి దొంగలను తొందర్లోనే పట్టుకుంటామని దేవునిపల్లి ఎస్సై రంజిత్ పేర్కొన్నారు.

